విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

జగనన్న కాలనీ లబ్ధిదారునికి రూ.5 లక్షలు ఇవ్వండి

విశాలాంధ్ర - భీమవరం : జగనన్న కాలనీల్లో లబ్ధిదారులకు ఒక్కో గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దశల వారీ పోరాటం చేస్తామని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. శనివారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద దశలవారీ పోరాట గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 32 లక్షల మందికి ఇళ్ళ నిర్మాణం చేస్తున్నామని గొప్పలు చెప్పుకొంటున్న రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన నిర్మాణ వ్యయంతో ఇస్తున్న రూ.1.80 లక్షలు చాలక తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. ఈనెల 17 నుంచి 30 వరకు లబ్ధిదారుల సంతకాలు సేకరించి 30న జిల్లా,పట్టణ, మండల కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. ఫిబ్రవరి 6 న కలెక్టరేట్ ల వద్ద, 22 న విజయవాడలో ధర్నాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ, మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రూరల్ మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు యేలేటి విజయానంద్, ఆకలి రాము తదితరులు పాల్గొన్నారు.

నెట్ బాల్ పోటీల్లో పశ్చిమకు రజితం

విశాలాంధ్ర -భీమవరం: నెల్లూరు జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలలో జరిగిన 66వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 నెట్ బాల్ పోటీల్లో పశ్చిమగోదావరి జిల్లా బాలికల జట్టు రజిత పతకం కైవసం చేసుకుందని స్కూల్ గేమ్ సెక్రటరీ జయరాజ్ శనివారం తెలిపారు. బ్రౌనింగ్ కళాశాల విద్యార్థినులు జే.వాసంతి, పి .శాంభవి , సిహెచ్ ప్రతిమ, ఎం.లిల్లీప్రియా,కె.తేజేశ్వరి, డాక్టర్ సి ఎస్ ఎన్ కళాశాల నుండి కే భారతి, షేక్.షీమ, జి.శిరీష, పి.రామశిరీష, డాక్టర్ అంబేద్కర్ గురుకులం కళాశాల నుండి ఏ.రంజిత, రాయకుదురు జడ్పీ పాఠశాల నుండి వి.దేవి రజిత పతకం సాధించడంలో కీలకపాత్ర పోషించాలని అయన తెలిపారు. బ్రౌనింగ్ కళాశాల అధినేత మేడిద జాన్సన్, ప్రిన్సిపల్ రంప ఎలిషా, సి ఎస్ ఎన్ కళాశాల అధినేత చీడే సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ ఎండి సలీం ఖాన్, పలువురు ఉపాధ్యాయులు, జిల్లా అండర్ -19 స్కూల్ గేమ్ సెక్రటరీలు కే జయరాజ్, కుమార్, జిల్లా నెట్ బాల్ కోచ్ పి సాయి దావుద్ తెలిపారు. కోచ్ మేనేజర్ ఎన్.విజయలక్ష్మి, కుమార్, జి.విజయ్ కుమార్, పల్లవి తదితరులు విద్యార్థినులను అభినందించారు.

డ్రైవర్స్ సమ్మె విజయవంతం

విశాలాంధ్ర -భీమవరం: క్లాప్ డ్రైవర్స్ మరింత సంఘటితంగా పోరాడి మరిన్ని హక్కులు సాధించుకోవాలని ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు పిలుపునిచ్చారు. ఎఐటియుసి అధ్వర్యంలో జరిగిన చర్చలు ఫలప్రదం కావడంతో క్లాప్ డ్రైవర్స్ తాము చేపట్టిన సమ్మెను విరమించి శనివారం విధుల్లో చేరారు. క్లాప్ ఏజెన్సీ ప్రతినిధి రాజశేఖర్‌తో జరిపిన చర్చలు విజయవంతమ య్యాయి. ఆదివారాలు, పండుగ దినాల్లో విధులు నిర్వహిస్తే ఆ మేరకు వేతనం ఇవ్వడానికి, పిఎఫ్, ఇఎస్ఐ మంజూరుకు, మెడికల్ అలవెన్సులు ఇవ్వాడానికిని క్లాప్ ఏజెన్సీ అంగీకారం తెలిపింది. క్లాప్ డ్రైవర్స్ జిల్లా నాయకులు, స్థానిక కార్మికులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - చింతలపూడి : ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని అఖిలభారత యువజన సమైక్య(ఏఐవైఎఫ్) మండల కార్యదర్శి తోర్లపాటి రాజు అన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సంక్రాంతి యువజన ఉత్సవాల్లో భాగంగా పాత చింతలపూడి గ్రామంలో కబడీ పోటీలను సీపీఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముళ్ల గిరి ఇమ్మానుయేలు, మాజీ వార్డ్ సభ్యులు పల్లె పరదేశి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు వెళ్లకుండా ఈ విధంగా ప్రోత్సహించడం అభినందించ విషయం అన్నారు. ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి తొర్లపాటి రాజు మాట్లాడుతూ ఆదివారం కబడ్డీ, రేపు ముగ్గుల, పరుగు, పోటీలు నిర్వహిస్తున్నామని అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధాన ఉత్సవం ఉంటుందని తెలిపారు. టిఎస్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు పల్లెమున్న, సిపిఐ మండల సహాయ కార్యదర్శి తోర్లపాటి బాబు, సిపిఐ శాఖ కార్యదర్శి ముల్లగిరి నాగేశ్వరావు, ప్రజానాట్యమండలి కళాకారులు అలెగ్జాండర్, రైతు సంఘం నాయకులు దొంతా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ బద్ధంగా....



విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సంక్రాంతి పండుగ సందర్భంగ పొంగుటూరు గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోడిపందాలను పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ చిర్రి బాలరాజు, మండల అధ్యక్షుడు తోట రవి ప్రారంభించారు. సంక్రాంతి పండుగను బంధుమిత్రులతో కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. మాదేపల్లి శ్రీను, భాస్కర్ రావు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల గొంతు నొక్కేందుకే...



విశాలాంధ్ర - వేలేరుపాడు : బహిరంగ సభలు, ప్రదర్శనలు నిషేధిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటి ప్రతులను అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం భోగిమంటల్లో వేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించలేని పాలకులు వాటి పరిష్కారం కొరకు పోరాడే వివిధ పార్టీలు, ప్రజా సంఘాల గొంతు నొక్కాలని ఆ జీవోను తీసుకొచ్చారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, టిడిపి, జనసేన, సిపిఎం, కాంగ్రెస్, సిపిఐఎంఎల్ ప్రజా పంథా, పలు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జారి పడి బాలింతరాలు మృతి

విశాలాంధ్ర-ఉంగుటూరు: మోటారు సైకిల్ నుంచి జారిపడి బాలింత దుర్మణం చెందిందిన ఘటన ఉంగుటూరు వద్ద శనివారం జరిగింది. ఏలూరు జిల్లా ముసునూరు మండలం గోపవరానికి చెందిన రసపత్ర నాగమణి పుట్టిళ్లు అయిన తాడేపల్లిగూడెం మండలం కేఎస్ కాలనీకి భర్త సుబ్బారావు, ముగ్గురు పిల్లలతో వస్తుండగా ఉంగుటూరు వద్ద పిట్స్ రావడంతో వాహనం జారి పడిపోయింది. తలకు తీవ్రమైన గాయాలు కాగా ఆమెను అంబులెన్సులో ఆసుపత్రికి తరలించే సరికే రసపత్ర నాగమణి (23) మృతి చెదినట్టు ఎస్సై కాశి స్వామి చెప్పారు.

సంక్రాంతి సంబరాలు...

విశాలాంధ్ర-తణుకు : సజ్జాపురంలో మంత్రి నివాసం వద్ద శనివారం సంక్రాంతి సంబరాలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావు కార్యకర్తలతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. తొలుత భోగి మంటలు వేశారు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలతో పండగ వాతావరణం వెల్లివిరిసింది.

భోగిమంటల్లో జీవో ప్రతుల దహనం

సీపీఐ పిలుపుతో కదిలిన అఖిలపక్షం

విశాలాంధ్ర - ఏలూరు : భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ, ర్యాలీలు, బహిరంగ సభలు జరుపుకునే హక్కును కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.1 ప్రతులను శనివారం అఖిలపక్ష నాయకులు భోగిమంటలలో వేసి దహనం చేశారు. సీపీఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరు హేమశంకర్ అధ్యక్షతన సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సీపీఎం, కాంగ్రెస్, జనసేన, టీడీపీ, సీడీఎస్‌యు, ఐలు, పౌర హక్కుల సంఘం, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీవో ప్రతులను దహనం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పీ కిషోర్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బద్దా వెంకటరావు, కాంగ్రెస్ నగర అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు, జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు, దాసరి అంజనేయులు మాట్లాడారు. జీవో నెం.1ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చీకటి జీవోను రద్దు చేయకపోతే ప్రజలే వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడతారని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, కొండేటి బేబి, ఎం విజయ, పోలా భాస్కర్, ఏ లక్ష్మీ ఇందిర, సాయన బాలు, ఏ అప్పలరాజు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కాకి నాని, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి కె.వి రత్నం, ఐలు నాయకురాలు జీ శైలజ విజయభాస్కర్ జనసేన నాయకులు నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు దండు బోయిన చంద్రశేఖర్, లంక రామ్మోహన్రావు , తాళ్లూరు చక్రవర్తి, ఉప్పు మురళీకృష్ణ, సీపీఎం నాయకులు బి సాయి బాబా, పిడిఎస్ యు నాయకులు కె క్రాంతి, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు డీ వీర నాయుడు, మోహన్, కే గీతిక్, జగన్నాథం, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి సుబ్బారావు, సాదే బాబు, ప్రసాద్, వివిఎస్ మూర్తి, వై నాగేంద్ర పాల్గొన్నారు.

వైసీపీకి గుణపాఠం చెబుతాం: వనజ

విశాలాంధ్ర - నూజివీడు : ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజా వ్యతిరేక జీవోలను విడుదల చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయం అమర పవన్ వద్ద, పోతిరెడ్డిపల్లి సెంటర్లో శనివారం భోగిమంటలలో జీవో ప్రతులను దహనం చేశారు. అనంతరం సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆమె ప్రసంగిస్తూ ప్రజా ఉద్యమాలను అణచేసేందుకు జీవో తీసుకొచ్చిందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఐ ఇతర మిత్రపక్షాలతో కలిసి ఎదుర్కొంటుందని ఆమె పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట్రామారావు మాట్లాడుతూ ప్రతిపక్షాలఉద్యమాలను అణిచివేయటానికేనని విమర్శించారు. అక్కినేని చందు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, టీడీపీ నేతలు అక్కినేని బెనర్జీ, ప్రేమ్ కుమార్, సీపీఐ గ్రామ శకార్యదర్శి మదుపల్లి నాగేంద్రరావు, అక్కినేని వరప్రకాశరావు , అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి శిఖా ఆకాష్,గంగాధరరావు, సి వి రావు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరులో

అల్లం నరేంద్ర, సావిత్రి, శారమ్మ, స్థానిక సి.డబ్ల్యు.సి.గోడౌన్ వద్ద జరిగిన ప్రతుల దహన కార్యక్రమంలో లేబర్ యూనియన్ నాయకులు యర్రగోగుల వీర్రాజు , తాడేపల్లి వెంకటేష్ , గాది శ్రీను , మురళి , నర్సన్న పాల్గొన్నారు.

ప్రజలు హర్షించరు...

జీఓ నెం.1 రద్దు చేయాలని సిపిఐ తాడేపల్లిగూడెం ఏరియా కన్వీనర్ మండల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం జీవో ప్రతులను భోగి మంటలలో వేసి దహనం చేశారు. ప్రజలకు మాట్లాడే,ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. కాలరాయాలని చూస్తే ప్రజలు ఊరుకోరన్నారు. అల్లం రాము , తాడికొండ గంగ భవాని , తాడికొండ యేసు రాజు ,వడ్డది మేరీ , మీరిపో జాన్రాజు , కే. ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు...

ఉండి...

భీమవరం

తణుకు

ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే...

విశాలాంధ్ర - ఉండి : ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమిస్తున్న ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కేందుకే జగన్ ప్రభుత్వం జీవో నం.1 తెచ్చిందని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. సీపీఐ రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా శనివారం జీవో నం.1 రద్దు చేయాలని కోరుతూ ఉండి లో సీపీఐ ఆధ్వర్యంలో జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. సీపీఐ ఉండి మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, ఎం.సీతారాం ప్రసాద్,సనపల శ్రీను,తమ్మరాని శ్రీనివాస్ కోన గొల్లయ్య,పతివాడ గణపతి,పున్నాని అప్పారావు మంతెన సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రజల హక్కులకు భంగం కలిగించే విధానాలను తిప్పికొడతామని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. శనివారం భీమవరం రూరల్ మండలం కొత్త పూసలమర్రు గ్రామంలో జీవో నెంబర్ వన్ ప్రతిని భోగిమంటల్లో వేసి దహనం చేశారు. సీపీఐ రూరల్ మండల కార్యదర్శి ఎం. సీతారాం ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు తిరుమాని కామేశ్వరరావు, లక్ష్మీనారాయణ, టి.శ్రీను, పస్పాని శ్రీహరి, వాటాల రాధాకృష్ణ రమేష్ పాల్గొన్నారు.

భీమవరంలో...

రాష్ట్రంలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, రోడ్ షోలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రజావ్యతిరేక జీవో 1ను తక్షణమే రద్దు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. శనివారం భీమవరంలో భోగి మండల్లో జిఓ ప్రతులను దహనం చేశారు. ఆకల రాము, ఏలేటి ఆనంద్, సిహెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో...

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: జీవో నెం.1 రద్దు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. జీవో ప్రతులను పార్టీ నాయకులతో కలిసి భోగిమంటల్లో వేసి తగలబెట్టారు. ఆంధ్ర అభివృద్ధి కుంటిపడిపోయిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిలిచిపోయిందని, ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ లేకపోవడంతో అగమ్య గోచరంగ తయారు అయ్యిందన్నారు.మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, పట్టణ కార్యదర్శి ఎస్ కే బాజీ, ఎస్ గిరి, మట్ట రామకృష్ణ ,గోపాలం, రాంబాబు, వెలగా నాని పాల్గొన్నారు.

పెంటపాడు...

విశాలాంధ్ర- పెంటపాడు : సభలు, ర్యాలీలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.1ని రద్దు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. శనివారం జీవో ప్రతులను మండల సహాయ కార్యదర్శి బోడబళ్ళ లక్ష్మీనారాయణ తో కలిసి భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఏపీ రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు, కొనతల నాగరాజు, లక్ష్మణరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తణుకు...

విశాలాంధ్ర- తణుకు : ప్రభుత్వ జీవో నెం.1 ను వ్యతిరేకిస్తూ సీపీఐ నాయకులు శనివారం భోగిమంటల్లో జీవో ప్రతులు వేసి దహనం చేశారు. పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛను, వాక్ స్వాతంత్రాన్ని మంట కలిపిన జీవోను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతో జీవోల ద్వారా ప్రజల స్వేచ్ఛను నిరోధించాలని ప్రయత్నిస్తున్నారని ఇది సాగనీయమని అన్నారు. సీపీఐ పట్టణ కోశాధికారి గుబ్బల వెంకటేశ్వరరావు, ఏరియా కన్వీనర్ టి. అప్పలస్వామి, నమ్మి రాజు, బొద్దాని కృష్ణ కిషోర్, ఎం. శ్రీనివాస్, నూనె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపసంహరించాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : ప్రభుత్వం పంతానికి పోకుండా హైకోర్టు సస్పెండ్ చేసిన జీఓ నంబర్ వన్ ను వెంటనే ఉపసంహరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. డి.సోమసుందర్, తాడికొండ శ్రీనివాసరావు, మాట్లాడుతూ అప్రజాస్వామికమైన జీవోను వెంటనే ఉపసంహరించాలని కోరారు. పాతూరులో మునిసిపల్ కార్మికులు భోగిమంటల్లో జీఓ ప్రతులను దహనం చేశారు. కే.ముత్యం , కే.కాటమరాజు, మండేల్లి పండు , రౌతు రాజేష్ ,

కుక్కునూరు...

విశాలాంధ్ర - కుక్కునూరు : ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాల రాసే దురుద్దేశంతో సభలు సమావేశాలు ర్యాలీలు కొనసాగించకూడదని జీవో నెంబర్ 1 జారీ చేయడం దుర్మార్గమైన చర్యని సీపీఐ నేతలు విమర్శించారు. సీపీఐ కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం భోగి మంటలలో జీవో ప్రతులను దహనం చేశారు. మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా జీవో నెం.1 జారీ చేయడం సిగ్గుచేటన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చీకటి జిఓ రద్దు చేయాలని ఏపీ హైకోర్టులో పిటిషన్ వేస్తే దానిని విచారణకు రాకుండా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించిందని ఆరోపించారు. వెంటనే జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కొన్నె లక్ష్మయ్య,అయితా సురేష్,వరకా శ్యామల,నకిరికంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి...

విశాలాంధ్ర - చింతలపూడి : సభలు, సమావేశాలు, ర్యాలీలు రోడ్ షోలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన అప్రజాస్వామిక చీకటి జీవో 1 రద్దు చేయాలని కోరుతూ ఏలూరు జిల్లా చింతలపూడిలోలో సీపీఐ, సిపిఎంల ఆధ్వర్యంలో భోగి మంటల్లో వేసి జీవో ప్రతులు దహనం చేశారు. సీపీఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సీపీఎం మండల కన్వీనర్ ఆర్ సత్యనారాయణ, సీపీఐ మండల నాయకులు టి బాబు, డి కృష్ణ, ఎస్ కే జానీ, ఎం నాగేశ్వరావు, రైతు సంఘం నాయకులు టి మాణిక్యాలరావు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం...

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: జీవో నం.1రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జేవి.రమణ రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జే.వి.రమణ రాజు, మండల సహాయ కార్యదర్శి కుంచె వసంత రావు,మండల సమితి సభ్యులు చిట్టూరి వెంకటేశ్వరావు, ఇసుకపాటి గాంధీ,చిలంతరాజుల శ్రీను,కట్టా శ్రీను, డి.ప్రకాష్, ఎన్.హనుమంతు, వి.శ్రీను,బూరుగుపల్లి మంగయ్య,నాగరాజు, డి. రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం

కుక్కునూరు

తాడేపల్లిగూడెం

చింతలపూడి

జంగారెడ్డిగూడెం

పందేల జోరు!

చేతులు మారిన లక్షలాది రూపాయలు
కత్తులు దూసిన పుంజులు
చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - కుక్కునూరు : మండలంలో కోడి పందాలు పేకాటలు నిర్వాహకులు భోగి పండుగ రోజు బరి తెగించారు. అధికారుల హెచ్చరికలు బేఖాతరు అయ్యాయి. పోలీసు రెవెన్యూ శాఖలు నిర్వహించిన అవగాహన సదస్సులు, మైక్ ప్రచారాలు, ప్రతిజ్ఞలు తుస్సుమన్నాయి. హెచ్చరికలు జారీ చేసి కోడి కత్తులు స్వాధీనం చేసుకోవడం ఒకవైపు, మరోవైపు పలువురిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగినా... కోడి పందాలు పేకాటలు, లోన బయట గుండాట అన్ని జూద క్రీడలు ప్రారంభం అయ్యాయి. లక్షలాది రూపాయలు. చేతులు మారాయి. కుక్కునూరు,శ్రీధర వేలేరు,చీరవెళ్ళి, గ్రామాల్లో కోడి పందాలు జరుగుతున్నాయి.

పోటాపోటీగా బరులు

అధికార వైసిపి, ప్రతిపక్ష టీడీపీలు పోటాపోటీగా బరులు ఏర్పాటు చేశారు. అధికార వైఎస్ఆర్ సీపీ ఏకఛత్రాధిపత్యంగా బరి కొనసాగిస్తుంది. శ్రీధర వేలేరు లలో అధికార పార్టీ నేతలు భారీ స్థాయిలో బరులు ఏర్పాటు చేశారు. తెలంగాణ నుంచి జూదరులు పోటెత్తారు. ఖమ్మం , హైదరాబాద్, బూర్గంపాడు, భద్రాచలం, మణుగూరు, ములకలపల్లి పాల్వంచ నుంచి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసి రాత్రి పూట కూడా పందేలు నిర్వహించారు. బరుల నిర్వాహకులు 10 నుంచి 20 శాతం కమీషన్ వసూలు చేశారు. గుండాట, లోన బయట, పేకాట ఆటలు నిర్వహించేవారు నుండి ఒక్కొక్క బరికి మూడున్నర లక్షల నుంచి 5 లక్షల వరకు నిర్వాహకులు తీసుకున్నారు.

తెలంగాణ నుంచి క్యూ కట్టిన బెట్టింగుల రాయుళ్లు

తెలంగాణలో కోడి పందాలపై పోలీసుల ఆంక్షలు తీవ్రంగా ఉండటంతో, సరిహద్దు ప్రాంతమైన కుక్కునూరు లో జరుగుతున్న కోడి పందాల్లో పాల్గొనేందుకు ఖమ్మం ,హైదరాబాద్ ,మెదక్ ,కరీంనగర్ ,వరంగల్ ,తదితర ప్రాంతాలకు చెందిన బడాబాబులు భోగి పండుగ ఉదయానికే కుక్కునూరు కు చేరుకున్నారు. వీరి కోసం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మొదటి రోజే చేతులు మారిన రూ. కోట్లు

విశాలాంధ్ర - లింగపాలెం : అధికారులు చేతులెత్తేయటంతో పందేలను విచ్చలవిడిగా వేశారు. లింగపాలెం మండలంలో కోడి పందేల సందడి నెలకొంది. వేల సంఖ్యలో పందెగాళ్ళ పందేలలో పాల్గొన్నారు. లింగపాలెం, శింగగూడెం, ములగలంపాడు, కలరాయనగూడెం, అయ్యపరాజుగూడెం సరిహద్దుల్లో భారీగా పందేలు వేశారు. మొదటి రోజే దాదాపు రూ. 2 కోట్లు

చేతులు మారినట్టు అంచనా. కోతముక్కాట జోరుగా సాగింది. దాదాపు రూ. 3 కోట్లు చేతులు మారినట్టు తెలుస్తుంది. ఎమ్మెల్యేలతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సంక్రాంతి వచ్చిందంటే ధర్మాజీగూడెంలో చిత్తులాట జోరుగా సాగుతుంది. ఈ జూద క్రీడకు ధర్మాజీగూడెం ప్రసిద్ధి. రూపాయి క్వాయిన్‌తో బొమ్మా, బొరుసుపై లక్షల్లో పందేలు కాశారు. దాదాపు రూ. 25 లక్షల్లో బెట్టింగులు కాశారు.

'బరి'తెగించేశారు!

విశాలాంధ్ర-మండవల్లి: సంక్రాంతి వేళ జూదాలు వద్దు సంప్రదాయ క్రీడలే ముద్దు అన్న మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయి. భోగి పండుగ నాడు రాజకీయ నేతల వత్తిళ్లకు అధికారులు తలొగ్గారు. నేతలు అన్ని కోడి పందేల శిబిరాలు సంచరిస్తు హడావిడి చేశారు. శనివారం భైరవపట్నం, చావలిపాడు, పెరికెగూడెం, ఇంగిలిపాకలంక, చింతపాడు, పులపర్రు ,లింగాల తదితర గ్రామాల్లో యధేచ్ఛగా కోడిపందాలు,జూదాలు సాగాయి. పెద్ద ఎత్తున ద్విచక్రవాహనాల్లోను, కార్లలోను కోడిపుంజులతో శిబిరాల వద్దకు పందెగాళ్ళు తరలివచ్చారు.

కోళ్లు కాళ్లు దువ్వాయి!
పత్తాలేని పోలీసులు

విశాలాంధ్ర -కైకలూరు : నియోజకవర్గంలో పందెం కోళ్లు కాలు దువ్వాయి. పందెం రాయుళ్లు,నిర్వాహకులు చెలరేగిపోయారు. కోడి పందాలతో పాటు గుండాట, పేకాట కూడా విచ్చలవిడిగా జరుగుతోంది. పెద్దపండుగ వేళ పందేనికి సై అంటూ అధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు పేరుతో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు.ఉదయం నుంచే యధేచ్ఛగా బరులు మొదలెట్టారు. మండలం లోని ఆలపాడు,జోరుగా కోడి పందాలు జోరుగా కొనసాగుతున్నాయి. నిర్వాహకులు వీక్షణ కోసం భారీ ఎత్తున స్కిన్ లను ఏర్పాటు చేశారు. పామర్రు-దిగమార్రు జాతీయ రహదారి పక్కనే పందెల నిర్వహణ ఏర్పాటు చేసిన పోలీసులు,అధికారులు స్పందించక పోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.దీంతో అటు ప్రభుత్వ ఆదేశాలు,కోర్టు ఆదెసాలు బేఖాతరు చేస్తూ పలు ప్రాంతాల్లో కోడి పందాలు నిర్వహిస్తున్నారు. కైకలూరు,వదర్లపాడు ఆలపాడు, శృంగవరప్పాడు, గుమ్మళ్లపాడు, అచవరం, వరాహ పట్టణం గ్రామాలలో కోడి పందాలు,పెద్ద మొత్తంలో బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. పోలీసులు కనుచూపుమేరలో లేరు. కోడిపందేల ముసుగులో జూదం జోరుగా సాగుతోంది. వేలల్లో,లక్షాల్లో డబ్బులు పోగొట్టుకున్నారు.

యథేచ్ఛగా కోడిపందేలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: మండలంలో కోడి పందేలు జరిగాయి. శ్రీనివాసపురం, జంగారెడ్డిగూడెం, లక్కవరం, పేరంపేట ,పంగిడిగూడెం, తిరుమలాపురం, కేతవరం, ఏ పోలవరం, వేగవరం తదితర గ్రామాలలో శనివారం కోడిపందాలను నిర్వహించారు. శ్రీనివాసపురంలో జ్యోతిరావు పూలే అవార్డు గ్రహీత డి.కే. డి.సత్యనారాయణ, జడ్పిటిసి పోల్నాటి బాబ్జీ, టిడిపి నాయకులు పరిమి సత్తిపండు బరులను ప్రారంభించారు. అతిథులు ప్రముఖ సినీ హీరోయిన్ రవళి సోదరుడు సినీ,టీవీ నటుడు కొలగాని విజయ్ తన ఇద్దరు పిల్లలతో కోడి పందాలను తిలకించేందుకు శ్రీనివాసపురం విచ్చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించినా పండుగ ప్రారంభం కాగానే యధావిధిగా కోడిపందాలు, గుండాట,కోతాట వంటి జూద క్రీడలు షరా మామూలు గానే నిర్వహించారు.

కత్తికట్టు పందెం కొట్టు...

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కత్తికట్టు పందెం కొట్టు అన్నట్టుగా మండల పరిధిలోకోడిపందాలు, పేకాట, గుండాట , ఆటలు జోరుగా సాగాయి. కొన్నిచోట్లమద్యం ఏరులై పారింది.

భీమవరం టౌన్....

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : నియోజకవర్గ పరిధిలో కోడి పందాలు, గుండాట, పేకాట, కోసాట జోరుగా సాగాయి. తాడేరు, భీమవరం రైల్వే జంక్షన్ రోడ్డు, లో సరి, ది సిరిసిమరు తదితర గ్రామాల్లో పందేలు వేశారు.